

షాబాద్ మండలంలోని షాద్‌నగర్-కంది హైవేపై కురుస్తున్న మంచు





పూడూరు మండలం కంకల్ గ్రామంలో కురుస్తున్న మంచు

మంచు మనోహరం

ఉదయం తొమ్మిది గంటలైనా మంచు దుప్పటి వీడలేదు. నాలుగైదు అడుగుల దూరంలో ఉన్న మనుషులు సైతం కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు లైట్ల సాయంతోనే ప్రయాణాలు సాగించారు. పూడూరు మండలం కంకల్ గ్రామం, షాబాద్ మండలంలో గురువారం ఉదయం దర్శనమిచ్చిన మంచుతెరలను 'ఆంధ్రజ్యోతి' క్లిక్‌మనిపించిది.

- షాబాద్/ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, రంగారెడ్డి జిల్లా

భూసార పరీక్షలకు అనుగుణంగా

సాగు చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహారావు



భూసార పరీక్షల పత్రాలు అందజేస్తున్న డీఏవో

ఆమనగల్లు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రైతులు భూసార పరీక్షలకను గుణంగా నేల స్వభావాన్ని బట్టి పంటల సాగు చేస్తే పెట్టుబడులు తగ్గి దిగుబడులు అధికంగా పొందవచ్చని జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి.నర్సింహారావు సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. ఆమనగల్లు మండలం రాంనుంతల రైతువేదికలో గురువారం వ్యవసాయ శాఖ, జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఏవో శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి డీఏవో నర్సింహ్మారావు, ఏడీఏ ఆదిలక్ష్మి, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ దామోదర రాజు, ఏ.మాధవి, రాజేశ్వర్‌నాయక్, రామకృష్ణబాబు, పవన్ చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల ఆవశ్యకత, సాగులో మెళకువలు, భూమాత పరిరక్షణ తదితర విషయాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఏవో మాట్లాడుతూ రసాయనిక ఎరువులను అధికంగా వాడితే నేల స్వభావం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ మాధురి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

సీసీఐ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డీఏవో కోరారు. పోలెపల్లి గేటు వద్ద ఉన్న అభిషేక్ కాటన్‌జిన్నింగ్ మిల్లును గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పత్తి కొనుగోళ్లు, స్టాక్, రికార్డులను పరిశీలించారు. ఏవో శ్రీనివాస్‌గౌడ్, సీసీఐ అధికారులు, మిల్లు నిర్వాహకులు ఉన్నారు.

ఆరోగ్యమస్తు

ఆదుకున్న ఆరోగ్యశ్రీ...



నాపేరు బతుకు శంకర్ మాది మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామం. నాకు రెండు కిడ్నీలు పాడయ్యాయి. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాను. ఒక్కసారి డయాలసిస్ చేయించేందుకు రూ.2,500 నుంచి రూ.3 వేల వరకు ఖర్చు అయ్యేది. రెండు రోజులకోసారి తప్పనిసరి డయాలసిస్ చేయించాల్సి వచ్చేది. నెలకు రూ.50 వేలకు పైగా డబ్బు అవసరమయ్యేది. చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటయ్యాక ఆరోగ్యశ్రీ ద్వారా నేను డయాలసిస్ చేయించుకుంటున్నాను. ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రతినెలా నాకు చికిత్స కోసం రూ.17,940 ఇస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటాను. ఆరోగ్యశ్రీ డిపార్టుమెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.

ఆరోగ్యశ్రీ లబ్ధిదారులు, వైద్యానికి అయిన ఖర్చు(రూ.లలో..)

ప్రభుత్వ ఆస్పత్రుల్లో..	3,062
చేసిన ఖర్చు	రూ.4,85,97,580
ప్రైవేట్ ఆస్పత్రుల్లో..	28,974
చేసిన ఖర్చు	రూ.74,55,74,613
మొత్తం లబ్ధిదారులు	32,036
మొత్తం ఖర్చు	రూ.79,41,72,193

రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకంతో పేదలకు ఖరీదైన వైద్యం

వైద్య భరోసాతో ప్రజల జీవితాల్లో వెలుగులు



రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ సాధిస్తున్న ప్రగతి ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10లక్షల వరకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకుంది. పేదలకు ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. ఆ పథకాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. జిల్లాలో పేదలకు ఖరీదైన వైద్యాన్ని చేరువ చేస్తూ ఆర్థిక భారం పడకుండా చూస్తోంది. అనేక రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్యమస్తు అని దీవిస్తోంది. జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం కింద జనవరి నుంచి నవంబరు వరకు ప్రభుత్వ ప్రైవేట్

మిగతా 6వ పేజీలో...

విమానంలో ప్రయాణికుడి న్యూసెన్స్

- దుబాయ్ నుంచి శంషాబాద్ వస్తున్న ఫ్లైట్‌లో ఘటన
- కేసు నమోదు చేసిన ఆర్జీఐఏ పోలీసులు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): దుబాయ్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు న్యూసెన్స్ చేశాడు. ఆర్జీఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన నర్సింహులు కొన్ని నెలల క్రితం పని కోసమని దుబాయ్ వెళ్లాడు. అయితే, అక్కడ అతడి మానసికస్థితి సరిగా లేక తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరాడు. అయితే, విమానం ఎక్కిన తర్వాత నర్సింహులు పిచ్చిగా ప్రవర్తిస్తూ.. నా కుమారుడికి బాగోలేదు, విమానాన్ని ఆపాలని ఎయిర్ హోస్టెస్‌లకు చెప్పాడు. దాంతో వారు మీ కుమారుడు ఎక్కడున్నాడు.? విమానాన్ని ఎక్కడ ఆపాలి? అని నర్సింహులుని అడిగారు? అయితే, అతడు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఎయిర్‌హోస్టెస్ పైలెట్లకు సమాచారం ఇచ్చారు. కాగా, విమానం దుబాయ్ నుంచి బెంగళూరు వయా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రావాల్సి ఉంటుంది. దాంతో అతడికి బెంగళూరు ఎయిర్‌పోర్టులో పోలీసులతో కౌన్సెలింగ్ ఇప్పించినా ఏమాత్రం మార్పు రాలేదు. అనంతరం బెంగళూరు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తుండగా మళ్లీ న్యూసెన్స్ చేయడంతో తోటి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. బుధవారం అర్ధరాత్రి 11.50 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు విమానం చేరుకుంది. నర్సింహులును ఆర్జీఐఏ పోలీసులు అదుపులోకి తీసుకొని న్యూసెన్స్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి మతిస్థిమితం సరిగాలేదని అతడి భార్య చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదకరంగా ఫత్తేపురం బ్రిడ్జి

- అసంపూర్తిగా సైడ్‌వాల్ నిర్మాణం
- రాళ్లు తేలి గుంతలమయంగా దారి
- నిత్యం వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు



6

మాదిగలంతా ఐక్యంగా ఉండాలి

- జాతి ఉద్ధరణ, హక్కుల సాధన, సమస్యలు పరిష్కరించుకోవాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ మాదిగ



5

మెనూ ప్రకారం భోజనమందించాలి

- గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి వర్షిణి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి విద్యాలయాల సందర్శన
- విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం



4

దిశ లేని బతుకులు

ఛిన్నాభిన్నమైన మృతుల కుటుంబాలు.. నేటితో చటాన్‌పల్లి ఎన్‌కౌంటర్‌కు ఐదేళ్లు

షాద్‌నగర్/మక్తల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఏం జరిగిందో తెలియదు... తెల్లారేసరికి వారి కుమారుల పేర్లు, ఫొటోలు మీడియాలో ప్రసారం అవుతున్నాయి... రాత్రి పొద్దు పోయాక వచ్చిన కుమారులు ఇళ్లలోనే ఉన్నారు... పోలీసులు వచ్చి దొరికిన వారిని దొరికినట్లు లాక్కెళ్లారు... రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపంలో ఓ వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేశారని వారిపై ఆరోపణ.... దీన్ని అర్థం చేసుకునే స్థితిలో కూడా ఆ కుటుంబాలు లేవు.... వారిని ఎన్‌కౌంటర్ చేయాలని రాష్ట్రం మొత్తం కోడై కూసింది.. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న వారిని జన సమూహం చుట్టుముట్టింది. దీనికి మీరేమంటారంటే జవాబు కూడా

మిగతా 5వ పేజీలో...



ఐదేళ్ల క్రితం చటాన్‌పల్లిలో జరిగిన దిశ నిందితుల ఎన్‌కౌంటర్



చింతకుంట కేశవులు తల్లి జయమ్మ, కూతురు చందన

జీవనం దుర్భరంగా మారింది

ఐదేళ్ల క్రితం మా కుమారుడు చెన్న కేశవులును పోలీసులు ఎన్‌కౌంటర్ పేరుతో పొట్టన పెట్టుకున్నారు. కుమారుడు చనిపోయిన మూడు నెలలకే నా భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎన్‌కౌంటర్ సమయంలో చెన్నకేశవులు భార్య గర్భవతి. కోడలు బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లింది. ప్రస్తుతం ఐదేళ్ల మనవరాలితో ఇంట్లో నివాసం ఉంటున్నాం. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. జీవనం దుర్భరంగా మారింది, ఇప్పటికైనా మా కుటుంబానికి న్యాయం చేయాలి.

- జయమ్మ, చింతకుంట కేశవులు తల్లి

గోడౌన్‌లో ఈవీఎంల పరిశీలన

త్రైమాసిక తనిఖీ నిర్వహించిన కలెక్టర్



గోడౌన్‌లో ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ సి.నారాయణరెడ్డి గురువారం సందర్శించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. గోడౌన్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం భద్రపరిచిన గోడౌన్‌ను వారి సమక్షంలో తిరిగి సీల్ వేయించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్, వేర్ హౌస్ ఇన్‌చార్జి బొమ్మ రాములు, రాజవర్ధన్‌రెడ్డి, కె.రఘు, రంగారెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ పండు.. లాభాలు మెండు

- తక్కువ పెట్టుబడితో సాగు
- ఏడాది పొడవునా పంట దిగుబడి
- సరస్వతిగూడలో 25శాతం ఇవే పంటలు
- తోటల వద్దకు వ్యాపారులు
- పండ్ల అమ్మకాలతో రైతులకు నిత్య ఆదాయం

కందుకూరు,డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మల్బరీ పండ్ల సాగుతో రైతులు అధిక లాభాలు పొందుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఏడాది పొడవునా దిగుబడి వస్తుండటంతో రైతులు ఈ పంట సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా మల్బరీ పండ్లను కొనుగోలు చేయడానికి వ్యాపారులే తోటల వద్దకు వస్తున్నారు. దీంతో రైతులకు పండ్లను మార్కెట్‌కు తరలించే రవాణా ఖర్చు కూడా తప్పుతుంది. కందుకూరు మండలం సరస్వతిగూడ గ్రామంలో మల్బరీ పంట అధికంగా

మిగతా 6వ పేజీలో...



సరస్వతిగూడలో పండించిన మల్బరీ పండ్లు



నేల స్వభావాన్ని పరిశీలిస్తున్న డీఏవో మోహన్‌రెడ్డి

భావితరాలకు సారవంతమైన నేలను అందించాలి

» జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి

పరిగి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): భావితరాలకు సుస్థిరమైన, సారవంతమైన భూమిని అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండలం నస్కల్ గ్రామంలో మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగులో అధిక రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం వల్ల నేలలోని జీవరాశులు నశించిపోతున్నాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు, పిల్లిపెసర వేసి కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంచవచ్చన్నారు. రైతులు మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని సూచించారు. వరికొయ్యలను కాలిస్తే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందనానరు. కార్యక్రమంలో పరిగి ఏడీఏ లక్ష్మీకుమారి, ఏఈవో కావ్య, రైతులు దండు అశోక్, వెంకటయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌పల్లి గురుకులంలో భోజనం చేస్తున్న వర్షిణి, యాదయ్య

మెనూ ప్రకారం భోజనం అందించాలి

» గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి వర్షిణి

» చేవెళ్ల ఎమ్మెల్యేతో కలిసి విద్యాలయాల సందర్శన

మొయినాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే భోజనంలో రాజీపడొద్దని, మెనూ ప్రకారం భోజనం అందించాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి అలుగు వర్షిణి సూచించారు. గురువారం రాత్రి మొయినాబాద్ మండల పరిధిలోని శంకర్‌పల్లి గురుకుల బాలికల పాఠశాల, చిలుకూరు గురుకుల బాలుర పాఠశాలలను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? ఇంకా ఏమైనా సమస్యలున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. భోజనం ఒక్కోసారి సరిగా ఉండటం లేదని, ఉదయం స్నానం చేయడానికి వేడినీళ్లు సరిగా రావడం లేదని, ల్యాబ్ సరిగా లేదని, ఎంసెట్, నీట్ కోచింగ్ ఇప్పించాలని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. వర్షిణి మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తేవాలని చెప్పారు. చిలుకూరు గురుకులంలోని విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ, నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి, మహేందర్, రాజుగౌడ్, రమేశ్, రియాజ్ తదితరులు ఉన్నారు.



లచ్చంపేటలో పోలింగ్‌బూత్ కోసం భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

చౌదరిగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం తుమ్మలపల్లి, లచ్చంపేటలో పోలింగ్ బూత్‌ల నిర్వహణ కోసం పోలింగ్ స్టేషన్ భవనాలను పరిశీలించారు. వార్డుల వారీగా తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఎంపీవో హన్మంత్‌రెడ్డి, కార్యదర్శులు సౌజన్యరెడ్డి, సత్యనారాయణరెడ్డి, టీఏ లక్ష్మారెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గు : దివ్యాంగులకు నోట్‌బుక్స్ అందిస్తున్న అధికారులు

దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు

చౌదరిగూడ/మొయినాబాద్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రాలు దివ్యాంగులకు అండగా నిలుస్తున్నాయని కొందుర్గు మండల ఎంపీడీవో లక్ష్మీఅనురాధ అన్నారు. దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఎమ్మార్సీ భవనంలో దివ్యాంగ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ కొందుర్గు తహసీల్దార్ రమేష్‌కుమార్, ఇన్‌చార్జి ఎంఈవో గాయత్రీదేవి, జీహెచ్‌ఎం గోపీనాథ్, ఐఈడీ టీచర్ జయమ్మ, స్పెషలైజేషన్ టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అలాగే దివ్యాంగ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మొయినాబాద్ మండలాభివృద్ధి అధికారి సంధ్య తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 'అంగవైకల్యం ఆటంకం కాదు' కార్యక్రమాన్ని మండల పరిధిలోని హిమాయత్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్యాంగ విద్యార్థులను సన్మానించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య, అనురాధ, హెచ్‌ఎం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఏవియేషన్ స్కిల్ డెవలప్‌మెంట్‌కు జీఎమ్మార్ ఎంవోయూ

» యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందం

శంషాబాద్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): యువతకు ఏవియేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ పెంచేందుకు జీఎమ్మార్-హైదరాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో వివిధ విమానయాన శిక్షణ కార్యక్రమాలు, సర్టిఫికేషన్‌లు అందించనున్నట్లు జీఎమ్మార్ ప్రతినిధులు ప్రకటనలో పేర్కొన్నారు. శ్రామిక నైపుణ్యాలను బలోపేతం చేసేందుకు, విమానయాన పరిశ్రమలో పెరుగుతున్న డిమాండ్‌లకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించడం జరిగిందని యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తెలంగాణ వైస్ చాన్సలర్ వీఎల్‌వీఎస్ఎస్ సుబ్బారావు తెలిపారు.

కంది.. బాగుంది!

» సాగుకు అనుకూలించిన వాతావరణం

» అధిక దిగుబడులు వచ్చే అవకాశం

» పూత, కాత దశలో జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తల సూచనలు

జిల్లాలో 1,47,788 ఎకరాల్లో సాగు

పరిగి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లాలో అన్నదాతలు వాణిజ్య పంటల సాగుపై మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో ప్రధానంగా కంది,పత్తి, పసుపు పంటల సాగు విస్తీర్ణం ఏటేటా పెరుగుతోంది. ప్రభుత్వం పప్పు ధాన్యాల సాగును పెంచాలని ప్రోత్సహిస్తుండడంతో కంది సాగు ఈసారి జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగైంది. వర్షాధార పంటగా సాగు చేసిన కంది పంట ఆశాజనకంగా ఉంది. జిల్లాలో కంది పంట గత ఏడాది 1,04,448 ఎకరాల్లో సాగవగా, ఈసారి 1,47,788 ఎకరాల్లో సాగు చేశారు. తాండూరు కందికి రాష్ట్రంలోనే ప్రసిద్ధి ఉంది. జిల్లాలో అన్ని పంటల్లో పత్తి తర్వాత రెండవ పంట కందినే ఎక్కువగా సాగు చేస్తారు. వాణిజ్య పంటల్లోకెల్లా కంది సాగు లాభదాయకంగా ఉంటుందని చెబుతున్నారు. ఈసారి వాతావరణం అనుకూలించడంతో మంచి దిగుబడులతో లాభాలు ఇచ్చే అవకాశం ఉంది. పత్తి సాగు పెట్టుబడుల ఖర్చులతో పోలిస్తే కందికి తక్కువ ఖర్చులే ఉంటాయని రైతులు చెబుతున్నారు. దీంతో రైతులు పత్తి కంటే కందిసాగుపై ఎక్కువగా మొగ్గు చూపారు. కంది పంట అంతా ఆశాజనకంగా ఉన్నప్పటికీ పచ్చపురుగు బాధ వచ్చినా ప్రస్తుతం అది కూడా అదుపులో ఉందని రైతులు చెబుతున్నారు. పరిగి, తాండూరు, కొడంగల్, దౌల్తాబాద్, బషీరాబాద్, దోమ, కులకచర్ల, యాలాల, పెద్దేముల్, బొంరాస్‌పేట్ మండలాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఈ సారి ఎకరా కంది సాగుకు రూ.15వేల నుంచి రూ.20 వేలలోపే పెట్టుబడులు పెట్టారు. పచ్చపురుగు బెడద తగ్గడంతో పెట్టుబడుల వ్యయం కూడా తగ్గిందని చెబుతున్నారు. పురుగుల మందుల పిచికారి కూడా ఈ సారి కాస్త తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు.



పరిగి శివారులో ఏపుగా పెరిగిన కంది చేను

శనగపచ్చ పురుగు సోకే ప్రమాదం



పూత నుంచి కాత దశకు పంట మారుతున్న తరుణంలో శనగపచ్చ పురుగు వచ్చే అవకాశం ఉంది. ఈ పురుగు పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. దీని నివారణకు ఫ్లూ బెండమైడ్ -39.35 శాతం ఎస్‌సి(నూనెమందు) ఎకరాలకు 20 నుంచి 40 మిల్లీ లీటర్లు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే పురుగు ఉధృతి తగ్గుతుంది. ఫ్లూ బెండమైడ్ 20.0శాతం డబ్ల్యుడీజీ పొడిమందును ఎకరానికి 125గ్రామాలు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం ఎస్‌జి ఎకరానికి 90 గ్రాములు, 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవచ్చు. నొవాల్యూరాన్ 10ఈసీ మందు 200 మి.లీటర్లు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. బుప్రోఫెజిన్ 25 శాతం ఎస్‌సి మందు 330 మి.లీటర్లు 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

-లక్ష్మీకుమారి, ఏడీఏ, పరిగి

సాగు ఆశాజనకంగా ఉంది



ఈ సారి రెండెకరాల్లో కంది పంట సాగు చేశా. పంట కూడా ఏపుగా పెరిగింది. ఇప్పటి వరకు బాగానే ఉంది. ఈ సారి పెద్దగా చీడపీడల బెడద లేదు. ముందు జాగ్రత్తగా మందును పిచికారి చేశా. ఒక వర్షం కురిస్తే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంది.

-గోలినాయక్, నజీరాబాద్, పరిగి మండలం

ఈ పంటపైనే ఆశలు పెట్టుకున్నా



ఖరీఫ్ సీజన్ చివర్లో అధిక వర్షాలకు పత్తి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అయితే ప్రస్తుతం కంది మాత్రం బాగుంది. పత్తి, మొక్కజొన్నలపై ఆశలు వదులుకున్నాం. కంది పంటపైనే నా ఆశలు. పంట పూతదశలో ఉంది. పురుగుల బాధ లేకపోయినా మందును పిచికారి చేశా. ఆశలన్నీ కందిపంటపైనే పెట్టుకున్నాం.

- ప్రదీప్‌రెడ్డి, సుల్తాన్‌పూర్, పరిగి మండలం

నేడు తాండూరుకు స్పీకర్ రాక

తాండూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నేడు తాండూరు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన నున్నారు. ఆయనతో పాటు చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిలో ఇందిరా మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంటిన్ ప్రారంభిస్తారు. ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్‌లో వివిధ పథకాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్ ప్రతినిధి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతీ, యువకులు స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. స్వయం శక్తితో వ్యాపార, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు యూనియన్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా జూట్ బ్యాగ్‌ల తయారీ ప్రోగ్రాంలో ఉచిత శిక్షణ ఇవ్వనుంది. ఈ శిక్షణ నేటి నుంచి 13 రోజుల పాటు కొనసాగనుంది. 19 నుంచి45 సంవత్సరాల వరకు ఉన్నవారు అర్హులని, ఆసక్తి కలవారు ఆధార్, రేషన్ కార్డులతో పాటు 3 ఫొటోలు తీసుకెళ్లాల్సి ఉంటుంది. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తారు. అనుమానాల నివృత్తి కోసం 9391487797, 9177141712, 9618534720, 6301890681, 9441728468 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

పాఠశాల భోజనంపై అనాసక్తి

ఇంటినుంచే తెచ్చుకుంటున్న విద్యార్థులు



ఇంటి భోజనం తింటున్న విద్యార్థులు

మర్పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగా లేదని విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకొని తింటున్నారు. ఓ వైపు మండల స్థాయి అధికారులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీలు చేస్తుంటే క్షేత్రస్థాయిలో మార్పు మాత్రం కనిపించడం లేదు. మర్పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో కొన్ని రోజులుగా మధ్యాహ్న భోజనంలో అన్నం సరిగా లేదని, వండిన అన్నం ఉడికి ఉడకనట్లుగా ఉండటంతో తినేందుకు విద్యార్థులు ఆసక్తి కనబర్చడం లేదు. దీంతో వండిన అన్నంను పడేసి సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కొంత మంది విద్యార్థులు ఇళ్ల నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని తింటున్నారు. మరి కొంతమంది ఇళ్ల నుంచి టిఫిన్ తెచ్చుకోలేక, పాఠశాలలో తినలేక పస్తులు ఉండాల్సిన దుస్థితి. అన్నం నాణ్యతపై ప్రశ్నిస్తే బియ్యం సరిగా రావడం లేదని, ఎలా వండినా ఈ విధంగానే అవుతుందని నిర్వాహకులు చెబుతున్నారు.



మేడ్చల్ జిల్లా తరపున ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న రేవంత్‌రెడ్డి

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

మేడ్చల్ ప్రతినిధి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈమేరకు గురువారం నగరంలోని శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా బజార్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ జిల్లాలో ఇందిరా మహిళా శక్తి ద్వారా చేపట్టిన ప్రగతి గురించి సీఎంకు వివరించారు. మహిళా శక్తిలో భాగంగా మండలానికో క్యాంటీన్, సంఘాలలో లేని 1,700 మందిని సంఘాలలోకి ఆహ్వానించడం తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు ముఖ్యమంత్రికి వివరించారు.

కలెక్టరేట్ వద్ద 2కే రన్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారం కలెక్టరేట్ వద్ద జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. జిల్లా అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా డీపీఎం, ఏపీఎంలతో కలిసి డీఆర్డీవో సమావేశం నిర్వహించి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను వివరించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి, కళాకారుల బృందాలు గురువారం ప్రజాపాలన కళాయాత్ర నిర్వహించారు. రెండు బృందాలు జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. జీపీ, మున్సిపల్ కార్యాలయాలు, రద్దీ ప్రదేశాల వద్ద ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపడుతున్నారు. కళాకారుల ఆటపాటలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నట్లు కళాకారులు తెలిపారు. ఈనెల 9వరకు కళాకారుల బృందాలు జిల్లాలో ప్రచారం చేపడుతారని డీపీఆర్వో తెలిపారు.

'భగీరథ' నీటినే తాగాలి

చేవెళ్ల/యాచారం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రజలు మిషన్ భగీరథ నీటినే తాగాలని, ప్రాణాంతకమైన వ్యాధులు తెచ్చిపెడుతున్న ఆర్వో ఫిల్టర్ నీటిని ఎట్టి పరిస్థితుల్లో తాగవద్దని మిషన్ భగీరథ పథకం రంగారెడ్డి జిల్లా కార్యాలయం అధికారి, చేవెళ్ల ఇన్‌చార్జి రెడ్డిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా డగురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మిషన్ భగీరథ అధికారులు తాగునీటిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటింటికీ నల్లాల ద్వారా సరఫరా చేస్తున్న స్వచ్ఛమైన భగీరథ నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఏఈ గీతా స్రవంతి, జాహ్నవి, టెక్నీషియన్ హరికృష్ణ, మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, ఎంపీటీసీ వసంతం, బీజేపీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి, నాయకులు నరోత్తంరెడ్డి, హెచ్‌ఎం గ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు తాగాలని యాచారం మండల ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజు, ఏఈ సుభాష్ విద్యార్థులకు సూచించారు. ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా గున్‌గల్, చౌదర్‌పల్లి, గడ్డమల్లాయగూడ తదితర గ్రామాల్లో తాగునీటి వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మినరల్ వాటర్‌కు దీటుగా ప్రభుత్వం మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల్లో బోరు వాటర్ కలిపి పంపిణీ చేయకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డీఈ, ఏఈలు మాల్, యాచారం, గున్‌గల్, చౌదర్‌పల్లి, చింతపట్ల తదితర పాఠశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు.



చేవెళ్ల : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు తదితరులు



యాచారం : తాగు నీటి వాడకంపై మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ లావణ్య

సీఎం కప్-2024కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

చౌదరిగూడ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సీఎం కప్-2024 పోటీల్లో పాల్గొనే గ్రామీణ క్రీడాకారులు ఆధార్‌కార్డు, మొబైల్ తదితర వివరాలతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కొందుర్గు ఎంపీడీవో లక్ష్మీఅనురాధ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ పోటీల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం కప్ పోటీలు మొదటగా గ్రామీణ స్థాయిలో నిర్వహించిన తర్వాత మండల, జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికచేస్తారని చెప్పారు. క్రీడాపోటీల్లో పాల్గొనేవారు పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి వివరాలను ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈనెల 7, 8న గ్రామస్థాయిలో.. 10 నుంచి 12వరకు మండలస్థాయి, 16 నుంచి 21వరకు జిల్లాస్థాయిలో సీఎం కప్ క్రీడాపోటీలు జరుగుతాయని తెలిపారు.

వార్డులవారీగా ఓటర్ల జాబితా సరిచూసుకోవాలి

త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు వార్డులవారీగా ఓటర్ల జాబితాను సరిచూసుకొని మిగిలిన వారి వివరాలు, డోర్‌లాక్, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి వివరాలను రికార్డుచేసి ఉంచుకోవాలని సూచించారు. ఏ ఒక్కరూ పేరు రాలేదనే ఫిర్యాదు రావొద్దని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌కుమార్, ఇన్‌చార్జి ఎంఈవో గాయత్రీదేవి, ఏఎస్సై చత్రీయనాయక్, ఎంపీవో లాలయ్య వివిధ శాఖల అధికారులు,కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీఅనురాధ

వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తాం



షాద్‌నగర్ : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏలు

షాద్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విమర్శించారు. గత ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన బ్యూరోక్రాట్స్ ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి కలెక్షన్ కింగ్‌లా మారారని విమర్శించారు. గురువారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన వీఆర్ఏలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. శంకర్ మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. 61 ఏళ్లు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కారోబార్ ఉద్యోగులను పర్మనెంట్ చేయండి

గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కారోబార్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని కారోబార్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్లుగా జీతాలు పెంచాలని కోరుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని వారు తెలిపారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా న్యాయం చేయాలని కోరారు.

పెద్దచెరువు సుందరీకరణకు డీపీఆర్

కేశంపేట : మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డి గ్రామాల ఉమ్మడి పెద్దచెరువు సుందరీకరణకు సంబంధించిన డీపీఆర్‌ను ఎమ్మెల్యే శంకర్‌కు కొండారెడ్డిపల్లికి చెందిన పల్లె ఆనంద్‌కుమార్ అందించారు. పార్టీ మండలాధ్యక్షుడు వీరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్లతో కలిసి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు డీపీఆర్ అందించి వివరించారు. ప్రైవేటు ఏజెన్సీతో సర్వే చేయించానని, పూర్తి వివరాలు డీపీఆర్‌లో పొందుపర్చారని తెలిపారు. ప్రాజెక్ట్ విలువ రూ.4కోట్ల50లక్షలుగా ఎస్టిమేషన్ వేసినట్లు వివరించారు. డీపీఆర్‌లో చెరువు కట్టను కలుపుతూ బ్రిడ్జి నిర్మాణం, చెరువు కట్ట విస్తరణం, బలోపేతం చేయాలని సూచించినట్లు వివరించారు. ఎమ్మెల్యే చెరువు సుందరీకరణకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో చర్చించి నిధులు తీసుకొస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేష్, మనోహర్‌గౌడ్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో బస్తీ దవాఖాన

షాద్‌నగర్ అర్బన్ : షాద్‌నగర్ పట్టణంలోని పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం బస్తీ దవాఖాణాను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. షాద్‌నగర్ పాత వ్యవసాయ మార్కెట్ ఆఫీసును ఆధునీకరించి, బస్తీ దవాఖాణాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్యారోగ్య శాఖ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్ ఖాన్, వైద్యాధికారులు వినోద్, పూనమ్, అక్రమ్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

కాగితాల్లోనే పార్కులు

పంచాయతీ, హెచ్ఎండీఏ లేఅవుట్లలో అన్యాక్రాంతం

- కమ్యూనిటీ హాళ్లకు, పార్కింగులకు వినియోగం
- 50 కాలనీల్లో 120 పార్కు స్థలాల గుర్తింపు

మేడ్చల్ టౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో దూసుకుపోతున్న మేడ్చల్ మున్సిపాలిటీలో కోట్ల రూపాయల విలువ చేసే పార్కు స్థలాలకు రక్షణ కరువైంది. పార్కు స్థలాలు రికార్డుల్లో ఉన్నా పొజిషన్‌లో మాత్రం పార్కు స్థలాల్లో ఇండ్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు వెలిశాయి. పార్కు స్థలాలను కాపాడడంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచాయతీ, హెచ్ఎండీఏ లేఅవుట్లలో పార్కుల కోసం స్థలాలు వదిలినట్లు రికార్డు చేశారు. పట్టణంలో 50 కాలనీల్లోని పంచాయతీ, హెచ్ఎండీఏ వెంచర్లలో 120 పార్కులు ఉన్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అయితే, పార్కులు ఎక్కడున్నాయన్న విషయం కాలనీల్లో ఉండేవారికి కూడా తెలియదు. ముఖ్యంగా పంచాయతీ లేఅవుట్లలో పార్కు స్థలాలు కబ్జా చేశారని అధికారులు గుర్తించారు. ఆ స్థలాలనూ వెంచర్ నిర్వాహకులు ప్లాట్లుగా అమ్మేశారని ఆరోపణలు ఉన్నాయి.

పార్కు స్థలాలన్నీ కబ్జాలపాలే!

కాలనీల్లోని పార్కు స్థలాలను కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి, సొసైటీ కార్యాలయాలు, వాహనాల పార్కింగ్‌లకు వాడుకుంటున్నారు. పదేళ్ల కాలంగా మేడ్చల్‌లో చేపట్టిన హరితహారంలో భాగంగా పార్కు స్థలాలను గుర్తించి అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినా చాలావరకు పార్కు స్థలాలను అలాగే వదిలేశారు. కొన్ని కాలనీల్లోని పార్కు స్థలాలను పరిసరాల్లో ఉన్న ప్లాట్లలో యజమానులు యథేచ్ఛగా భవనాలు నిర్మించుకున్నారు. లేఅవుట్ ప్రకారం పార్కు కోసం 400 చదరపు గజాల స్థలం వదిలినట్లు రికార్డుల్లో పేర్కొన్నారు. పొజిషన్‌లో మాత్రం 200 గజాల స్థలం కూడా కన్పించడం లేదు. పార్కుకు ఆనుకొని ఉన్న ప్లాట్ల యజమానులు దర్జాగా పార్కు స్థలంలో నిర్మాణాలు చేపట్టారన్న విషయం అధికారులకు స్పష్టంగా తెలుస్తున్నా వారి పట్ల చర్యలు తీసుకోవడం లేదు.


మేడ్చల్ పట్టణంలోని ఈద్గా సమీపంలో కబ్జాకు గురైన పార్కు

పార్కు స్థలాలను కాపాడాలి


కాలనీల్లోని పార్కు స్థలాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేయాలి. పార్కు స్థలాల్లో మొక్కలు నాటి పిల్లలు ఆడుకునేలా పరికరాలు ఏర్పాటు చేయాలి. జీపీలు, బస్తీలోని స్థలాల్లో దవాఖానాలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.

- మహబూబ్ అలీ, మేడ్చల్

జాగాలను పరిరక్షిస్తున్నాం


పార్కు స్థలాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసే చర్యలు తీసుకుంటున్నాం. పంచాయతీ లేఅవుట్‌లోని పార్కు స్థలాలను గుర్తించి అక్కడ మొక్కలు నాటడం, పిల్లలు ఆడుకునేందుకు పరికరాలు ఏర్పాటు చేస్తున్నాం. పార్కు స్థలాల్లో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వాటిని తొలగిస్తాం. పరుల ఆధీనంలో పార్కు స్థలాలు ఉంటే వెంటనే స్వాధీనం చేసుకుంటాం.

- నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్

స్థలాలు కబ్జా కాకుండా చూడాలి


పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి. బస్తీల్లో పిల్లలు ఆడుకునేలా ఆట పరికరాలు ఏర్పాటు చేయాలి. పంచాయతీ, హెచ్ఎండీఏ లేఅవుట్ల ప్రకారం పార్కులకు వదిలిసిన స్థలాలను కచ్చితంగా గుర్తించి వాటికి హద్దులు ఏర్పాటు చేయాలి. ఒకవేళ వాటిల్లో ఇప్పటికే నిర్మాణాలుంటే కూల్చి పార్కు జాగాలను పరిరక్షించాలి. కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకోవాలి.

- నడికొప్పు నాగరాజు, మేడ్చల్


బియ్యం నాసిరకరంగా ఉన్నాయని చూపిస్తున్న లబ్ధిదారు

రేషన్ బియ్యంలో రాళ్లు, పురుగులు

అధికారుల పర్యవేక్షణా లోపం!

మోమిన్‌పేట్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యంలో రాళ్లు, పురుగులు కనిపించడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ఇజ్రాచిట్టంపల్లిలో దాదాపు 250 రేషన్ కార్డులు ఉండగా.. ప్రతీ నెల 90 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. రేషన్ దుకాణం ద్వారా అందిస్తున్న బియ్యం తినేందుకు పనికిరావని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బియ్యంలో మట్టి, రాళ్లు, పురుగులు, నూకలతో నాసిరకంగా ఉంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఇదేమిటని అడిగితే పై నుంచి వస్తున్నాయని, ఇష్టం ఉంటే తీసుకోండి.. లేదంటే తాము కొనుగోలు చేసి ఇవ్వలేమని డీలర్లు సమాధానం ఇస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ విషయమై రేషన్ డీలర్‌ను వివరణ కోరగా.. గోదాం నుంచి మంచి బియ్యమే వస్తున్నాయని, ఎక్కడో ఓచోట ఇలాంటి బియ్యం వస్తున్నాయని సమాధానమిచ్చారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.


డిజిటల్ సభ్యత్వం ఇస్తున్న యాదిలాల్

టీడీపీతోనే సామాజిక న్యాయం

ఆమనగల్లు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే సామాజిక న్యాయం, పేదలకు రాజ్యాధికారం సాధ్యమని టీడీపీ లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్ అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ప్రజల హృదయాల్లో ఉంటుందన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గురువారం టీడీపీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి యాదిలాల్ ప్రారంభించారు. తిమ్మరాశిపల్లిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకుడు పర్వత్‌రెడ్డికి డిజిటల్ సభ్యత్వాన్ని అందజేశారు. అనంతరం సమావేశంలో యాదిలాల్ మాట్లాడుతూ టీడీపీకి తెలంగాణలో పూర్వవైభవం వస్తుందన్నారు. సభ్యత్వ నమోదును పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన కోరారు. దేశ రాజకీయాల్లో టీడీపీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, కార్యకర్తలను నాయకులుగా, ప్రజా నేతలుగా తీర్చిదిద్ది దేశానికి అందించిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. ఏపీతో పాటు తెలంగాణ అభివృద్ధికి, కార్యకర్తల శ్రేయస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. నాయకులు తిమ్మయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సీపీఎం నాయకులు

కులాంతర వివాహాల చట్టం తేవాలి

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కులాలు, మతాంతర వివాహాల చట్టం తీసుకురావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి కె.భాస్కర్‌లు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి రాయపోల్ గ్రామంలో హత్యకు గురైన నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబాన్ని గురువారం సీపీఎం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాంతర వివాహం చేసుకుందనే కారణంతోనే నాగమణిని తన తమ్ముడు పరమేష్ హత్య చేశాడేగానీ.. ఆస్తి తగాదా కాదన్నారు. కులాంతర వివాహాల కారణంగా రాష్ట్రంలో అనేక హత్యలు జరిగాయిని.. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగాకుండా శ్రీకాంత్ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సామ్యేల్, యాదయ్య, జంగయ్య, బుగ్గరాములు, జగన్ తదితరులున్నారు.

విద్యుత్ వైర్లు తగిలి రైతు మృతి


రామకృష్ణారెడ్డి మృతదేహం

పూడూరు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వైర్లు తగిలి రైతు మృతిచెందిన ఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం బార్లపల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని రామచంద్రారెడ్డి పొలంలో కంది పంటకు మందు పిచికారీ చేస్తున్నారు. రామకృష్ణారెడ్డి(58), కొంగి నర్సింహులు, ఉలచల రామస్వామి ట్రాక్టర్ ద్వారా పిచికారీ చేస్తున్నారు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు రామకృష్ణారెడ్డికి విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. నర్సింహులు, రామస్వామికి గాయాలయ్యాయి. వెంటనే వారిని వికారాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. రామకృష్ణారెడ్డి కుమారుడు బుచ్చిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


యువజన కాంగ్రెస్ నేతలతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి యువజన కాంగ్రెస్ నేతలకు పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్‌కు ఇటీవల నిర్వహించిన ఆన్‌లైన్ ఎన్నిక ప్రక్రియలో వివిధ పదవులకు ఎంపికైన నాయకులు గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో యువనేతలు కష్టపడి పనిచేశారని గుర్తుచేశారు. కష్టపడి పనిచేసే నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు వెదిరె సికిందర్‌రెడ్డి, మంచాల మండలాధ్యక్షుడు రావుల రాఘవ, జయప్రకాష్, ఎండీ అబ్రహం, ప్రణీత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దశరథ్

రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

చేవెళ్ల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని, పనులు చేసే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడంతోనే నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం చేవెళ్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు గేట్‌వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్-బీజాపూర్ రోడ్డు విస్తరణ పనులు చేయించాలనే ఆలోచనే ఎమ్మెల్యే యాదయ్యకు లేదని ఆరోపించారు. ఈ విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లే దమ్ము లేదా? అని ప్రశ్నించాడు. ఇప్పటికైనా ప్రభుత్వం పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆసిఫ్, నరేష్, పృథ్వీ, తేజ, సుదర్శన్ తదితరులున్నారు.

కొడంగల్ సమగ్రాభివృద్ధికి
సీఎం ప్రత్యేక చొరవ

- రూ.1200 కోట్లతో ప్రతీ గ్రామానికి డబుల్ రోడ్డు
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

కొడంగల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): కొడంగల్ ప్రాంత సమగ్రాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ముందుకు వెళ్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి తెలిపారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేడు(శుక్రవారం) పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా చేపట్టనున్నట్లు తెలిపారు. హరేరామ హరేకృష్ణ ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 27 వేలకుపైగా విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు కిచెన్ షెడ్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. దాంతోపాటు నియోజకవర్గంలో రూ.60 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. అందులో కొడంగల్, కోస్గి మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.15 కోట్లు, నూతన మండలాలు కొత్తపల్లి, గుండుమాల్, దుద్యాల మండల కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి రూ.26 కోట్లతో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామం, తండాలకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.1200 కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్


నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న జైపాల్ యాదవ్

కడ్తాల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న బీఆర్ఎస్ నాయకులపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తూ అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రజాపాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. రాజకీయ దురుద్దేశం, కుట్ర పూరితంగా బీఆర్ఎస్ నేతలను ఇబ్బందులకు గురిచేస్తే ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదన్నారు. మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ పాలన తీరుపట్ల నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో జైపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీఆర్ఎస్‌పై దాడులకు ఎగబడిందన్నారు. హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని మండిపడ్డారు. రాష్ట్రంలో అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి అరెస్టులను ఖండించారు. బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొందరు పోలీసు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని.. అది సరికాదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ దుర్మార్గ పాలన సాగిస్తోందన్నారు. మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు జోగు వీరయ్య, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్‌అలీ, రమేశ్, నర్సింహ, పాండు, బాలకృష్ణ, జైపాల్, సేవ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

దిశ లేని బతుకులు

(3వ పేజీ తరువాయి)

ఇవ్వలేని అమాయక తల్లిదండ్రులు... ఇక్కడ సీన్ కట్ చేస్తే 2019 డిసెంబరు 6న 'దిశ' ఘటనలో ఎన్‌కౌంటర్... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి దగ్గర సీన్ రీకన్‌స్ట్రక్షన్ సందర్భంగా జరిగిన ఘటన ఇది... నారాయణపేట జిల్లా జక్లేర్‌కు చెందిన ఆరిఫ్, గుడిగండ్లకు చెందిన జొల్లు శివ, చింతకుంట కేశవులు, జొల్లు నవీన్‌కుమార్ పోలీసు కాల్పుల్లో మృతి చెందారు.

ఈ ఘటనలో ఎవరిది తప్పు, ఎంతవరకు అన్నది కోర్టు పరిధిలోని అంశం. కానీ, ఎన్‌కౌంటర్ మృతుల కుటుంబాలు మాత్రం ఆదరువు కావాల్సిన కుమారులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. వారికి దిశ చూపే వారికోసం ఎదురు చూస్తున్నాయి. సంఘటన జరిగి ఐదేళ్లు గడిచిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' గురువారం గుడిగండ్ల, జక్లేర్ గ్రామాల్లోని బాధిత కుటుంబాలను కలిసి మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకుంది. వివరాలు వారి మాటల్లోనే...

మా కుటుంబాన్ని ఆదుకోవాలి


ఎన్‌కౌంటర్ పేరుతో మా కుమారుడు జొల్లు నవీన్‌కుమార్‌ను పోలీసులు అకారణంగా చంపేశారు. మా కుమారుడు తప్పు చేసి ఉంటే శిక్ష వేయడానికి కోర్టులు ఉన్నాయి. కానీ, ఎవరో చేసిన తప్పుకు మా పిల్లవాడ్ని బలిచేశారు. ఎన్‌కౌంటర్ చేసి ఐదేళ్లు అవుతున్నా.. ఇప్పటి వరకు అతీగతీ లేదు. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ పేరుతో ఎన్‌కౌంటర్ చేసిన పోలీసు అధికారులను కఠినంగా శిక్షించి మా కుటుంబానికి న్యాయం చేయాలి.

- లక్ష్మి, జొల్లు నవీన్‌కుమార్ తల్లి

వృద్ధాప్యంలో ఆదుకునేవారు లేరు


దిశ ఎన్‌కౌంటర్‌తో ఉన్న ఒక్కగానొక్క కుమారుడ్ని (ఆరిఫ్) కోల్పోయాం. ప్రస్తుతం మేము నివసించే పెంకుటిల్లు శిథిలావస్థలో ఉంది. మాకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. దినసరి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. బూటకపు ఎన్‌కౌంటర్‌తో మా కుమారుడ్ని పొట్టన పెట్టుకున్నారు. ఇంత వరకు మాకు ఎలాంటి సహాయం అందించలేదు. వృద్ధాప్యంతో ఆదుకునేవారు లేరు. ఇప్పటికైనా ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలి.

- ఆరిఫ్ తల్లిదండ్రులు మౌలాన్‌బీ, హుస్సేన్, జక్లేర్

కొడుకుపై బెంగతో మా ఆయన చనిపోయాడు


బూటకపు ఎన్‌కౌంటర్‌తో మా కుమారుడు జొల్లు శివను పొట్టనపెట్టుకున్నారు. కుమారుడు మరణించాడనే దిగులుతో మా ఆయన కూడా మృతి చెందాడు. నాకు కనీసం వితంతు పింఛన్ కూడా రావడం లేదు. వృద్ధాప్యం కారణంగా కూలి పనులు సైతం చేసుకోలేక ఇబ్బంది పడుతున్నాను. ఉండేందుకు ఇల్లు లేకపోవడంతో రేకుల షెడ్‌లో నివాసం ఉంటున్నాను.

- జొల్లు శివ తల్లి మణెమ్మ, గుడిగండ్ల


ఐక్యత చాటుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మాదిగలంతా ఐక్యంగా ముందుకు సాగాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ మాదిగ

తలకొండపల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): జాతి ఉద్ధరణ, హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి మాదిగలంతా రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందు కు సాగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారి ప్రతినిది పోతుగంటి కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీసుకునే నిర్ణయానికి మాదిగలంతా కట్టుబడి ముందుకు సాగాలని కోరారు. తలకొండపల్లి మండలం కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతంపై సన్నాహక సమావేశం నిర్వహించగా కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సదస్సు విజయవంతంపై చర్చించారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం ద్వారా మాదిగల ఐక్యతను చాటాలని కోరారు. అదేవిధంగా మాల సోదరుల స్వార్థ కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం తలొగ్గి వర్గీకరణ చేయకుండా మొండివైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. దండోరా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు మాదిగలంతా సంఘటిత శక్తిగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, వీరస్వామి, మబ్బు సాయిలు, రామరాజు, జ్యోతయ్య, యదయ్య, మల్లేశ్, కృష్ణ, కిరణ్, శ్రీకాంత్, కుమార్, మహేశ్, విజయ్, రాజు, నారాయణ, జంగయ్య, సంపత్, సంజీవ, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

వైద్యవృత్తికి వన్నె తేవాలి

- చైతన్య డీమ్డ్ వర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి

మొయినాబాద్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): వైద్య రంగాల్లో పనిచేసే వారిని దైవాలుగా ఆరాధిస్తారని, ఈ వృత్తికి, కోర్సులకు వన్నెతెచ్చేలా పనిచేయాలని, మానవతా విలువలు పాటిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి చేయాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్‌లో గల చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో ఫార్మసీలో అడ్మిషన్ తీసుకున్న సందర్భంగా విద్యార్థులకు స్వాగతంగా ఏర్పాటు చేసిన వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ వైద్యరంగానికి అనుబంధంగా నిలిచే ఫార్మసీ విద్యను విలువలతో అభ్యసించాలని తెలిపారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక మానవతా విలువలు పాటిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించాలని విద్యార్థులకు సూచించారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆచార్య శంకర్ లింగం, సుందర్‌రావు, జీవన్‌చంద్ర, పీఆర్వో గాదె రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో డాక్టర్ పురుషోత్తంరెడ్డి తదితరులు

ఆలయ ప్రహరీకి శంకుస్థాపన

శంషాబాద్ రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రహరీ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ నీరటితన్విరాజ్ సొంత నిధులతో గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం రాజగోపురం నిర్మించామని తెలిపారు. ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం చేయడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నీలామోహన్, ఈవో రామశర్మ, డైరెక్టర్లు కృష్ణ, సందనవెల్లి శ్రీనివాస్, లావణ్య, విశ్వనాథం, మహేశ్‌కుమార్, అశోక్, భావనరెడ్డి, ఎస్.శేఖర్, కుమార్ గౌడ్, శివాజీ, రవినాయక్, లింగం, బిక్షపతి, నర్సింహ, శ్రీధర్‌గౌడ్, ఎం.లింగయ్య. వెంకటయ్య, వినోద్‌కుమార్, బల్వంత్, మహేశ్, సిద్ధు పాల్గొన్నారు.


ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

ప్రమాదకరంగా ఫత్తేపురం బ్రిడ్జి

- అసంపూర్తిగా సైడ్‌వాల్ నిర్మాణం
- నిత్యం వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని ఆర్అండ్‌బీ అధికారులు


బ్రిడ్జి వద్ద అసంపూర్తిగా వదిలేసిన సైడ్‌వాల్ పనులు

శంకర్‌పల్లి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఫత్తేపురం వద్ద బ్రిడ్జి సైడ్‌వాల్ ప్రమాదకరంగా మారింది. ఆర్అండ్‌బీ అధికారులు బ్రిడ్జి సైడ్‌వాల్‌ను పూర్తిగా నిర్మించలేదు. హడావిడిగా సైడ్‌వాల్ పనులను చేపట్టి కొంత పూర్తిచేసి మిగతా పనులను వదిలేశారు. రెండు నెలల నుంచి సైడ్‌వాల్ ప్రమాదకరంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్న ఈ రోడ్డుపై సైడ్‌వాల్ పూర్తిచేయడంపై అధికారులు పట్టించుకోవడం లేదు. ఫత్తేపురం వద్ద ఓ ప్రైవేటు ఫ్యాక్టరీకి చెందిన భారీ వాహనాలు బ్రిడ్జి రూఫ్‌కు తగులుతున్నాయని అధికారులు ఆగమేఘాల మీద నిధులు మంజూరు చేసి బ్రిడ్జి కింద రోడ్డు తవ్వి వాహనాలు బ్రిడ్జికి తగులకుండా రోడ్డేశారు. బ్రిడ్జి కింద నిలిచే నీటి తరలింపునకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పనులను అసంపూర్తిగా వదిలేశారు.

బ్రిడ్జి వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్

రెండు నెలల నుంచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జిపై రోడ్డు గుంతలతో కంకర తేలింది. దుమ్మూధూళితో ప్రయాణికులు అవస్థలు చెప్పరానివి. బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ జామ్తై వేచి ఉంటున్నారు. ఫత్తేపురం బ్రిడ్జి అంటేనే వాహనదారులు భయపడే స్థాయికి చేరింది. అసంపూర్తిగా పనులు నిలిపివేయడంతో సైడ్‌వాల్ ప్రమాదకరంగా మారింది. రాత్రి పూట వాహనాలు అదుపుతప్పి కిందపడే ప్రమాదం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు ఇప్పటికైనా రోడ్డు, బ్రిడ్జి పనులు చేయించాలని ప్రజలు కోరుచున్నారు.

బ్రిడ్జి సైడ్‌వాల్ పనులు వెంటనే పూర్తి చేయాలి



ఫత్తేపురం బ్రిడ్జి సైడ్‌వాల్ పనులు వెంటనే పూర్తి చేయాలి. పనులను సగంలోనే నిలిపివేయడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. నిత్యం మేం ఈ బ్రిడ్జిపై నుంచి శంకర్‌పల్లికి వచ్చి వెళ్లాలి. బ్రిడ్జి వద్ద రోడ్డు కంకర తేలింది. మరమ్మత్తులు చేపట్టి బాగు చేయాలి.

- మల్లికార్జున్, వాహనదారుడు, చందిప్ప

పాడైన రోడ్డును బాగుచేయించాలి



బ్రిడ్జి వద్ద రోడ్డు పాడైంది. గుంతలు, దుమ్ము, ధూళితో రోజూ ఇబ్బంది పడుతున్నాం. రోడ్డు పాడైనా అధికారులు పట్టించుకోవడం లేదు. కంపెనీ కోసమైతే బ్రిడ్జి కింద రోడ్డును తవ్వించి చేతులు దుపులుకున్నారు.

- విక్రంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్, ఎల్వర్తి

క్రైం కార్నర్

భార్య హత్య కేసులో భర్త రిమాండ్


సాయికుమార్‌గౌడ్

శంషాబాద్ రూరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): భార్య హత్య కేసులో భర్త రిమాండ్‌కు తరలించిన సంఘటన గురువారం ఆర్జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రాంచంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఎయిర్‌పోర్టు కాలనీకి చెందిన సాయికుమార్, సుమలత(33) భార్యాభర్తలు. బుధవారం అర్ధరాత్రి సాయికుమార్ సుమలతను చిత్రహింసలు పెట్టి హత్య చేశాడు. కడుపునొప్పితో చనిపోయిందని ఆమె తల్లిదండ్రులకు చెప్పి నమ్మించి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. మృతదేహాన్ని పరిశీలించగా గాయాలు కన్పించడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. పోలీసుల విచారణలో భర్త చిత్రహింసలు పెట్టి చంపినట్లు తేలడంతో గురువారం రిమాండ్‌కు తరలించామని ఎస్సై తెలిపారు.

చౌదర్‌పల్లిలో పేలుడు పదార్థాల స్వాధీనం

యాచారం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):చౌదర్‌పల్లిలో గురువారం రాత్రి పోలీసులు పేలుగు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చౌదర్‌పల్లిలో పొలంలో పేలుడు పదార్థాలతో బండరాళ్లను పగులకొడుతున్నట్లు పోలీసులకు 100నంబర్‌కు సమాచారం అందింది, పోలీసులు సంఘటనా ప్రదేశానికి వెళ్లి శేఖర్‌రెడ్డి, వెంకటేష్, రాజు వద్ద 9 డిటొనేటర్లు, కంప్రెషర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహారావు తెలిపారు.

సేంద్రియ సాగుతో అధిక దిగుబడి


గడ్డమల్లయ్యగూడలో సేంద్రియ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విద్యాధరి

యాచార, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడి సాధించొచ్చని మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విద్యాధరి, శాస్త్రవేత్త హరిశిద్ధ అన్నారు. ప్రపంచ మృత్తిక దినోత్సవం సందర్బంగా గురువారం గడ్డమల్లయ్యగూడలో మహిళా రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ ఎరువులతో పంటలు పండిస్తే ఉత్పత్తులు ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయన్నారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు, మందులు వాడితే నేల సహజ స్వభావాన్ని కోల్పోతుందన్నారు. మేకల గొర్రెల, పశువుల ఎరువులు వేయాలన్నారు. జొన్న, కంది, ఆముదం, పత్తి పంటల సాగుకు సేంద్రియ ఎరువులు వాడితే పెట్టుబడి ఖర్చు సగం తగ్గుతుందన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ జి.సురేందర్‌రెడ్డి, ఏవో రవినాథ్ పాల్గొన్నారు.

నేల తల్లిని కాపాడుకోవాలి

కడ్తాల్: మానవాళికి, ఇతర జీవులకు మూలాధారమైన నేలను మనందరం కాపాడుకోవాలని ఏవో శ్రీలత అన్నారు. కడ్తాల మండలం మద్విన్, రావిచెడ్, కడ్తాల్, మక్త మాదారం రైతు వేదికల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని నిర్వహించారు. ఏవో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు. సహజ నేలను కాపాడుకోవాలని ఏవో సూచించారు. స్థిర వ్యవసాయ అభివృద్ధికి, ఆహార భద్రతకు భూమే కీలకమన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. పురుగు మందులను ఎక్కువ వాడితే నేల విషతుల్యమై సారం దెబ్బతింటుందన్నారు. ఏఈవోలు అభినవ్, రమేశ్, వందన, అనూష, రైతులు పాల్గొన్నారు.


కడ్తాలలో మృత్తిక దినోత్సవాల్లో మాట్లాడుతున్న ఏవో శ్రీలత

నేలను సారవంతం చేసుకోవాలి

కొత్తూర్: రైతులు తమ పంటలకు సేంద్రియ ఎరువులను అత్యధికంగా వాడి నేలలను సారవంతం చేసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ శాంతి, డాక్టర్ లావణ్యలు పేర్కొన్నారు. ప్రపంచ నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని దత్తత గ్రామం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు రైతులకు నేలలపై అవగహన సదస్సు నిర్వహించారు. రైతులు సేంద్రియ ఎరువులను స్వయంగా తయారు చేసుకుని సాగు భూములను సారవంతం చేసుకోవాలన్నారు. పలువురు ప్రొఫెసర్లు పాల్గొని నేలలు, వాటి ప్రాముఖ్యతలపై రైతులకు అవగహన కల్పించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు, బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు, కొత్తూర్ మండల వ్యవసాయాధికారి గోపాల్, ఏఈవోలు నిఖిత, దీపిక, రైతులు పాల్గొన్నారు.


మల్లాపూర్‌లో నేల సారవంతంపై రైతులకు అవగహన కల్పిస్తున్న ప్రొఫెసర్లు, విద్యార్థులు

కల్వకుర్తి ప్రగతికి మహర్దశ


బోసు రవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సహకారం, సీఎం రేవంత్‌రెడ్డి తోడ్పాటుతో కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మహర్దశ వచ్చిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెనుకబాటుకు గురైన కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. కడ్తాలలో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు ఏర్పాటు చేసుకున్న స్వయం ఉపాధి పథకాలను ప్రారంభించారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బోసు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా క్యామ రాజేశ్, కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా షాబుద్దీన్, ఇమ్రాన్‌బాబ, మండల ప్రధానకార్యదర్శిగా రాజేందర్‌గౌడ్ ఎన్నికకాగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించని అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ ఛైర్‌పర్సన్ గీతనర్సింహ, వైస్ ఛైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి బిక్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహలతో కలసి కసిరెడ్డి వారిని సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు బిచ్యానాయక్, ప్రభాకర్ రెడ్డి, చేగూరి వెంకటేశ్, లక్‌పతి, హీరాసింగ్, నరేశ్‌నాయక్, జహంగీర్‌బాబ, శేఖర్‌గౌడ్, కృష్ణ, యాదయ్యగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఏఎంసీ డైరెక్టర్‌కు సన్మానం


పాండురంగయ్యను సన్మానిస్తున్న కిరాణా షాప్స్ అసోసియేషన్ నాయకులు

ఆమనగల్లు, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కండె పాండు రంగయ్యను గురువారం కిరాణ వర్తక అసోసియేషన్ సభ్యులు గురువారం సన్మానించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో సంఘం నాయకులు పాండురంగయ్యను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వర్తకుల సమస్యల పరిష్కారానికి, వ్యాపారాభివృద్ధికి ప్రభుత్వ పరంగా తోడ్పాటునివ్వాలని కోరారు. కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం నాయకులు రామ్మోహన్, శ్రీను, శ్రీధర్, సురేశ్, కృష్ణయ్య, రాముడు, క్రాంతి, సతీశ్, కృష్ణయ్య, తిరుమలేశ్, జగన్, కండె సాయి, కోట రాములు, శేఖర్, రంగారావు, వెంకటేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ దత్తాత్రేయ గొప్ప రాజనీతజ్ఞుడు


గవర్నర్ దత్తాత్రేయకు జ్ఞాపికను ఇస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా ఎదిగిన బండారు దత్తాత్రేయ గొప్ప రాజనీతజ్ఞుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. చండీఘడ్‌లోని రాజభవన్‌లో హర్యానా గవర్నర్ దత్తాత్రేయను గురువారం శ్రీవర్ధన్‌రెడ్డి, బీజేపీ నాయకులు రఘునందన్‌రెడ్డి, సుంకాల శ్రీనివాస్ కలిసి దత్తాత్రేయను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. బీజేపీలో దత్తాత్రేయ రోల్ మోడల్ అని, క్రమశిక్షణతో పనిచేస్తే పదవులు అవే వస్తాయనేందుకు దత్తాత్రేయ గొప్ప నిదర్శనమని శ్రీవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

చౌదర్‌పల్లిలో తాగునీటిని కలుషితం చేయొద్దు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

యాచార, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని చౌదర్‌పల్లిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుకు బోర్ నీటిని కలపడంతో శుద్ధ నీటిలో ఫ్లోరైడ్ కలుస్తోందని ఈ నెల 3న 'పైపులైన్లలో పేరుకుపోతున్న ఫ్లోరైడ్' శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్ గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు బోర్ వాటర్ కలిపి పంపిణీ చేయొద్దని వాటర్‌మ్యాన్ మైసయ్యను ఆదేశించామని ఏఈ చెప్పారు. ఏ గ్రామంలోనూ కృష్ణానీటిలో బోర్ వాటర్ కలపకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సరిపడేంత ప్యూరిఫైడ్ నీటిని అందిస్తామన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకుడు



శంషాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్ గురువారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం హైదరాబాద్‌లో కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ సమాయత్తం చేయాలని కేటీఆర్ సూచించారని శ్రీనివాస్ తెలిపారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు



కడ్తాల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మక్తమాదారంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. వ్రతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకుడు, అనువంశిక ధర్మకర్త తిరుమల వింజమూరు రామానుజాచార్యులు ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. ఆమనగల్లు ఏఎంసీ ఛైర్‌పర్సన్ గీతనర్సింహ, పద్మమ్మ, సంతోష, సురేశ్, పూజ, కృష్ణ, మనీష, మల్లేశ్, శిరిష, రమేశ్, లావణ్య, రాములు పాల్గొన్నారు.

'రాంబల్.. గిరిజనులకు ఏం చేశావు'

కేశంపేట,డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించిన ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్‌నాయక్ గిరిజనులకు ఏమీ ఒరగబెట్టాడని కాంగ్రెస్‌పై బురదజల్లుతున్నాడని మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రూప్లానాయక్ విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. రాంబల్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి ముసుగులో బీఆర్ఎస్ తొత్తుగా కాంగ్రెస్‌ను విమర్శించడం తగదన్నారు. బీఆర్ఎస్ లంబాడాలకు ఏ సంక్షేమ పథకాలూ అమలు చేయలేదని, రాంబల్ నేడు కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, వడ్లకు రూ.500బోనస్ ఇస్తోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కేశంపేట, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన యూత్ కాంగ్రెస్ కమిటీ, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ సభ్యులు కృషిచేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూడ వీరేశ్ కోరారు. గురువారం కేశంపేటలోని చెర్ల మైసమ్మ ఆవరణలో నూతన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుమగళ్ల రమేష్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, శ్రీనాథ్, అమీర్, శ్రీధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్‌లను సత్కరించారు.కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పర్వతాలు, గిరిధర్, రాజేందర్‌రెడ్డి, రాములు, గోపాల్, సురేష్‌రెడ్డి, నగేష్, భీమయ్య, నవీన్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుల ఎన్నిక


మోత్కుపల్లి మైపాల్, చేవెళ్ల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్


బొల్లారంప్రశాంత్‌రెడ్డి, శంకర్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

శంకర్‌పల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోత్కుపల్లి మైపాల్(కొండకల్), శంకర్‌పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బొల్లారం ప్రశాంత్‌రెడ్డి (ప్రొద్దటూరు) ఎంపికయ్యారు. గురువారం వారు శంకర్‌పల్లిలో మాట్లాడుతూ తమపై నమ్మకముంచి గెలిపించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ, శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. యువత సమస్యలను తీర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయానికి తామంతా కృషి చేస్తామని యువ నాయకులన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అభినవ్‌రెడ్డి

ఆమనగల్లు: యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆమనగల్లు మండలం పోలెపల్లికి చెందిన దారెడ్డి అభినవ్ రెడ్డి ఎన్నికయ్యారు. 3,442 ఓట్లతో ఆయన విజయం సాధించారు. పోలెపల్లి లో అభినవ్‌రెడ్డికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మంగళపల్లికి చెందిన కె.రాఘవేందర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయనను నాయకులు సత్కరించారు. కడ్తాలకు చెందిన ఇమ్రాన్‌బాబ నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎక్వాయిపల్లికి చెందిన పాలకూర్ల రవికాంత్‌గౌడ్ ఎన్నియ్యారు.


కొప్పు రాఘవేందర్


ఇమ్రాన్‌బాబ


పి.రవికాంత్‌గౌడ్

మాడ్గుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాబ

మాడ్గుల:మాడ్గుల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎండీ బాబ గెల్చారు. ఆన్‌లైన్‌లో యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించారు. బాబకు 615 ఓట్లు, జగదీష్‌కు 416, రమేష్‌కు 216 చొప్పున ఓట్లు వచ్చాయి. బ్రాహ్మణపల్లిలో బాబను సన్మానించారు. కార్యక్రమంలో అంజి, రియాజ్, కొండల్ పాల్గొన్నారు.

కందుకూరు యూత్ కాగ్రెస్ అధ్యక్షుడిగా వెంకటేష్‌గౌడ్



కందుకూరు: మండల కేంద్రానికి చెందిన సొడపు వెంకటేష్‌గౌడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయనను పీసీసీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి సన్మానించారు. పనిచేసే ప్రతి కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని, అందులో భాగంగానే వెంకటేష్‌గౌడ్‌కు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాడన్నారు.

'కేంద్ర నిధులు ఏ ఒక్కరి సొత్తు కాదు'

షాద్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి):కేంద్ర ప్రభుత్వ నిధులు ఏ ఒక్కరి సొంతం కాదని, అన్ని రాష్ట్రాల పన్నుల రూపంలోనే నిధులొస్తాయని కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాబర్‌ఖాన్, రఘు, చెన్నయ్య మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా అయ్యప్ప కాలనీలో అమృత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభిస్తే దానిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాద్ధాంతం చేయడం, ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రం పన్నుల రూపంలో కేంద్రానికి నిధులు చెల్లించడం లేదా? లేదా అని ప్రశ్నించారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వం చటాన్‌పల్లిలో చేపట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అనుకూలంగా లేదని, ఓవర్ బ్రిడ్జి మీదుగా వైజంక్షన్ ఏర్పాటు చేస్తే వాహనదారులకు సౌకర్యంగా ఉంటుందనే ఎమ్మెల్యే నిలిపివేశారని స్పష్టంచేశారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లను ఎమ్మెల్యే కలుస్తారని తెలిపారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

మాడ్గుల, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మాడ్గుల పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు సందర్శించి క్రైమ్ రికార్డులను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. నూతన సంవత్సరానికల్లా పాత కేసులన్నీ పూర్తిచేయాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెదులుతూ శాంతి భద్రతలను కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఈ నెల 14న ఆమనగల్లు కోర్టులో లోక్‌అదాలత్ నిర్వహిస్తామని, పాత కేసులను, యాక్సిడెంట్ కేసులను, కుటుంబ గొడవలు, చిన్నచిన్న చోరీల కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు.


ఏసీపీ రాజుకు మొక్క అందజే స్తున్న సీఐ

'ఆరోగ్య'మస్తు

(3వ పేజీ తరువాయి)

ఆసుపత్రుల్లో మొత్తం 32,036 మంది చికిత్సలు పొందారు. ఇందుకు ప్రభుత్వం రూ.79,41,72,193 ఖర్చు చేసింది. అధికంగా నెఫ్రాలజీకి సంబంధించి 9,319 మంది బాధితులు చికిత్స పొందారు. కార్డియాలజీ 2,464కేసులు, జనిటో యూరినరీ సర్జరీలు 2,319, గైనకాలజీ, ప్రసూతి ఆపరేషన్లు 3,166, అంకాలజీ కేసులు 7,425, కంటి ఆపరేషన్లు 1,745 కేసులు, పీడియాట్రిక్స్ 2,405కేసులు, జనరల్ మెడిసిన్ 1,810, జనరల్ సర్జరీ కేసులు 1,858మంది చికిత్స పొందారు.

ఈ పథకం నన్ను బతికించింది



నా పేరు శివాజీ పాండ్య, నా వయసు 54 సంవత్సరాలు. మా ఊరు రాజేంద్రనగర్. నాకు ఛాతీలో నొప్పి రావడంతో ఆసుపత్రికి వెళ్లాను. గుండెపోటు వచ్చిందని, చికిత్స చేయాలని డాక్టర్ చెప్పారు. 3లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా చికిత్స చేస్తారని నేను తెలుసుకున్నా. ఆరోగ్యశ్రీ ఉన్న మెడికవర్ ఆసుపత్రిలో చేరాను. గుండెకు స్టెంట్ వేశారు. రూ.82 వేలు ప్రభుత్వమే కట్టింది. ఆరోగ్యశ్రీ నన్ను బతికించింది. ఉచితంగా చికిత్స అందిస్తూ మందులు, భోజనం ఇస్తున్నారు. ఆరోగ్య మిత్ర చూసుకుంటున్నారు.

అందుబాటులో 1,835 చికిత్సలు



ఆరోగ్యశ్రీ పథకంలో మొత్తం 1,835 చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత 1,375 చికిత్సలకు ప్యాకేజీ ధరలు పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్కో కుటుంబంలోని ప్రతీ సభ్యునికి రూ.5లక్షలు ఉన్న కవరేజీని రూ.10లక్షల వరకు పెరిగింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం బలోపేతానికి అదనంగా 50శాతం బడ్జెట్ (రూ.487.29కోట్లు)పెంచి 1433.73కోట్లు కేటాయించడం సంతోషంగా ఉంది.

- మహేందర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ టీమ్ లీడర్, ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్

ఆరోగ్యశ్రీ నిరుపేదలకు వరం



రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదలకు వరంగా మారింది. కార్పొరేట్ ఆసుపత్రులో ఉచితంగా చికిత్సలు అందిస్తున్నాం. జిల్లాలో 2023 డిసెంబరు 7వ తేదీ నుంచి ఇప్పటి వరకు 43,070 మందికి చికిత్సలు అందించగా, ఇందుకు 114,35,64,886 రూపాయలు ఖర్చు చేశారు. ఆరోగ్యశ్రీలో మొత్తం 1,835 చికిత్సలు అందుబాటులో ఉన్నాయి.

- ప్రమోద్, కొండపల్లి, రంగారెడ్డి జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్

ఆరోగ్యశ్రీ లబ్ధిదారుల వైద్యానికి అయిన ఖర్చుల నెలవారీ వివరాలు

నెల	ప్రభుత్వ కేసులు	ఖర్చు రూపాయలు	ప్రైవేట్ కేసులు	ఖర్చు రూపాయలు	మొత్తం కేసులు	మొత్తం ఖర్చు
జనవరి	329	51,15,963	2,722	6,76,77,844	3,051	7,27,93,807
ఫిబ్రవరి	257	39,02,220	2,640	6,39,56,084	2,897	6,78,58,304
మార్చి	292	45,77,433	2,503	5,81,31,246	2,795	6,27,08,679
ఏప్రిల్	273	42,37,787	2,513	5,88,80,479	2,786	6,31,18,266
మే	334	51,91,174	2,801	6,70,90,890	3,135	7,22,82,064
జూన్	210	34,59,826	2,568	6,05,84,742	2,778	6,40,44,568
జూలై	269	44,86,654	2,690	6,34,56,457	2,959	6,79,43,111
ఆగస్టు	248	37,84,323	2,733	7,51,28,103	2,981	7,89,12,426
సెప్టెంబరు	293	50,85,260	2,674	8,14,60,086	2,967	8,65,45,346
అక్టోబరు	278	45,35,440	2,754	7,99,15,181	3,032	8,44,50,621
నవంబరు	279	42,21,500	2,376	6,92,93,501	2,655	7,35,15,001

సంక్షిప్తంగా

● **మంచాల:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఆపదలో ఉన్న నిరుపేదలకు వరంలాంటిదని మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్ అన్నారు. మండలంలోని పలువురి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కృష్ణ, లింగం గౌడ్, మహేష్, జగన్, సతీష్, కుమార్, వెంకటేష్, మాదం శంకర్, పరమేష్, సింగారం సుమన్, రమేష్, శివ పాల్గొన్నారు.

● **మాడ్గుల:**కల్వకుర్తి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా సంజీవ్ సతీమణి మనీల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ జడ్పీటీసీ రవి వారి స్వగృహంలో సన్మానించారు. జి.వెంకటేష్ పాల్గొన్నారు.

● **శంకర్‌పల్లి:** గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, జిల్లా దిశ అభివృద్ధి కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డీటీ బాలక్రిష్ణారెడ్డికి నాయకులతో కలిసి వినతిపత్రమందజేశారు.

● **మంచాల:** గ్యారెంటీల పేరుచెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం 66 అబద్దాలతో కాలం వెళ్లదీస్తోందని మాజీ వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య విమర్శించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజ్యాతిరేక విధానాలను ఎండగట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి నూకంరాజు, గడ్డం రాజేందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు బండిరాజు, రమేష్ నర్ల కృష్ణ, నర్ల రమేష్ వినోద్, పూర్ణచంద్, అనిల్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

● **కడ్తాల్:**కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా నాయకులు రాందాస్‌నాయక్, రెడ్యానాయక్, సాయిలాల్, మండల అధ్యక్షుడు మన్యనాయక్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాభ్యున్నతి కోసం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మైసిగండిలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నాయకులు దశరథ్ నాయక్, చందన్, శ్రీశైలంగౌడ్, సర్యానాయక్, రాజుకుమార్, హథీరామ్, కుమార్, ధన్‌రాజ్, శ్రీకాంత్, కిషన్ పాల్గొన్నారు.

● **కడ్తాల్:**లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్‌కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాలలో గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌హాజరయ్యారు.

● **షాద్‌నగర్:** ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అక్రమమని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా సంక్షేమంపై దృష్టిసారించకుండా బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు.

● **కడ్తాల్:** ఆమనగల్లు ఏఎంసీ ఛైర్‌పర్సన్ యాట గీత జన్మదిన వేడుకలను కడ్తాలలో గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. గీతను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

● **చేవెళ్ల:** చేవెళ్ల మండలం అంతారానికి చెందిన ఘనపురం జంగమ్మ, పర్వయ్య చిన్నకుమారుడు సుదర్శన్ 2018లో కానిస్టేబుల్‌గా ఎంపికై ఉద్యోగం చేస్తున్నాడు. 2022లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అప్పటి గవర్నర్ చేతులు మీదుగా పీహెచ్‌డీ పొందాడు. రెండు రోజుల క్రితం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్‌గా సుదర్శన్ ఎంపికయ్యాడు.

మల్బరీ పండు.. లాభాలు మెండు

(3వ పేజీ తరువాయి)

సాగవుతోంది. సుమారు 25ఎకరాల్లో 30మంది రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. పంటకు రసాయనిక ఎరువులను ఉపయోగించకుండా ఎక్కువగా పశువుల పేడను వాడుతుంటారు.

పోషకాల గని: మల్బరీ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో విటమిన్ సి, యాంటీ యాక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్, క్యాన్సర్ రిస్క్ తగ్గించడంలో సహాయపడుతాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడుతుంది.

పదిహేనేళ్ల వరకు దిగుబడి: మల్బరీ పంటను సాగుకు మొలకలు, విత్తనాలు అవసరం లేదు. చెట్టు కొమ్మను ఫీటు పొడవున నరికి భూమిలో నాటతారు. దీనికి నీరు అందిస్తే చాలు మొక్క పెరిగి పంట దిగుబడినిస్తుంది. నీటి అవసరం కూడా తక్కువగానే ఉంటుంది. ఒకసారి ఈ చెట్లను నాటితే పదిహేనేళ్ల వరకు పండ్లు కాస్తూనే ఉంటాయి.

రైతుల వద్దకే వ్యాపారులు: నగరశివారులోని వ్యాపారులు సరస్వతిగూడలోని మల్బరీ తోటల వద్దకే వచ్చి పండ్లు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. నిత్యం సుమారు 500కిలోల మల్బరీ పండ్లను తీసుకెళ్తుంటారు. కిలో పండ్లకు రూ.100 నుంచి రూ.150కు రైతులు విక్రయిస్తుంటారు.

లాభాలు బాగున్నాయి

నేను 25గుంటల్లో మల్బరీ తోటను సాగు చేశాను. రోజూ ఉదయం 2గంటల పాటు పండ్లను తెంపి ఇక్కడే వ్యాపారులకు అమ్ముతున్న. రోజూ డబ్బులు వస్తాయి. ఈ పండ్లను కొనేందుకు బార్కస్, చార్మినార్ తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు వస్తుంటారు. రోజూ 40కిలోల వరకు పండ్లు అమ్ముతున్న. - కాల్వ తిరుమలేష్ రైతు

మల్బరీ సాగుతో శ్రమ తక్కువ

మల్బరీ తోటల పెంపకంతో రైతులకు శ్రమ తక్కువగా ఉంటుంది. వరి, కూరగాయల పంటలతో పాటు పండ్లతోటలను సాగుచేసుకునేందుకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలి. మల్బరీ సాగుతో నిత్యం ఆదాయం వస్తుంది. ఈ పంట సాగులో సరస్వతిగూడ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. - సౌమ్య, మండల ఉద్యాన అధికారి